# Visit of Minister of State for External Affairs, Shri V. Muraleedharan to Sri Lanka (February 3-4, 2023)

February 03, 2023

---

# శ్రీలంకలో విదేశీ వ్యవహారాల శాఖ సహాయ మంత్రి శ్రీ వి. మురళీధరన్ పర్యటన (ఫిబ్రవరి 3-4, 2023)

ఫిబ్రవరి 03, 2023

శ్రీలంక ప్రభుత్వ ఆహ్వానం మేరకు శ్రీలంక 75వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా విదేశీ వ్యవహారాలు మరియు పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ వి. మురళీధరన్ 2023 ఫిబ్రవరి 4న కొలంబోలో పర్యటించనున్నారు.

పర్యటన సందర్భంగా శ్రీలంక అధ్యక్షుడు శ్రీయుత రణిల్ విక్రమసింఘే మరియు శ్రీలంక విదేశాంగ మంత్రి గౌరవనీయ ఎం.యు.ఎం. అలీ సబ్రీతో ఇరు దేశాల ప్రయోజనాలకు సంబంధించిన అంశాలపై సహాయ మంత్రి వేర్వేరుగా సమావేశమవుతారు. అలాగే భారత సంతతికి చెందిన ప్రముఖులతో కూడా ఆయన ముఖాముఖీ కార్యక్రమంలో పాల్గొంటారు.

భారత్ మరియు శ్రీలంక మధ్య దౌత్య సంబంధాలు ఏర్పడి ఈ ఏడాదితో 75 సంవత్సరాలు పూర్తి అవుతుండటమనేది ఈ సందర్భంగా గమనార్హం. భారత్‌కు శ్రీలంక సన్నిహిత పొరుగు దేశం మరియు మిత్ర దేశం. భారత్ పాటిస్తున్న 'పొరుగు దేశాలకు తొలి ప్రాధాన్యత' విధానంలో శ్రీలంకకు కీలక స్థానం ఉంది. శ్రీలంక ప్రజల ఆర్థిక రికవరీ, వృద్ధి మరియు శ్రేయస్సు లక్ష్యాల సాధనలో భారత్ ఎల్లప్పుడూ వారి వెన్నంటే ఉంటుంది.

**న్యూఢిల్లీ**
**ఫిబ్రవరి 03, 2023**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA's website and may be referred to as the official press release.